




VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 37 | మంగళవారం 7 జూలై 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ..

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- పర్యాటక రంగం పై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష
- తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి పై దృష్టి
- మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
- పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన



వార్త సాక్ష్యం:

తెలంగాణ పర్యాటక శాఖ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం క్యాంపస్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై వారికి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాల పై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి. గొల్కొండ సమీపంలోని తారామతి బారాదరిని టూరిజం ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. - మిగతా2లో

## బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా లూటీ చేశారు

దేశ ప్రజలకు బీజేపీ క్షమాపణలు చెప్పాలన్న పొన్నం



వార్త సాక్ష్యం:

అయోధ్య రామ మందిర విరాళాల సేకరణలో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందంటూ తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఎదుగుదల కోసం దేవుడిని వాడుకోవడంలో బీజేపీ పరాకాష్ఠకు చేరిందని మండిపడ్డారు. - మిగతా2లో

# విశాఖలో 'బే సిటీ'..

## అమరావతి, తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు: అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సమీక్ష

ఏపీ సమగ్రాభివృద్ధికి త్రైపాక్షిక వ్యూహం

విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

6 నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ఆదేశం

మూడు రీజియన్లలో ప్రైవేట్ భాగస్వామ్యంతో స్పోర్ట్స్ సిటీల ఏర్పాటు

51.88 చ.కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి కార్యాచరణ



వార్త సాక్ష్యం:రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ఏర్పాటు చేసిన మూడు ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సోమవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉద్యాన పంటలతో కడప జిల్లా లింగాల మండలం సాధించిన అద్భుత ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని, మొత్తం రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతాలను తలదన్నేలా, లింగాల మండలంలో ప్రజల తలసరి ఆదాయం రూ. 7.30 లక్షలుగా ఉండటం ఉద్యాన పంటల సత్తాకు నిదర్శనమని సీఎం అన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (టీఈఆర్) అభివృద్ధికి హార్టికల్చర్ ఒక గ్రోత్ ఇంజిన్‌గా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలో 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించారు. - మిగతా2లో

## సంజయ్ దత్‌ను సన్మానించిన బాలకృష్ణ

బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించిన సంజయ్ దత్

ఆయనకు స్వాగతం పలికిన బాలకృష్ణ, నారా బ్రహ్మణి

ఆసుపత్రి సేవలపై ఆసక్తి చూపారన్న బ్రహ్మణి

సంజయ్ దత్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్



వార్త సాక్ష్యం:

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ సోమవారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ.. సంజయ్ దత్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కుమార్తె, ఆసుపత్రి ట్రస్టీ అయిన నారా బ్రహ్మణి కూడా పాల్గొన్నారు. గతంలో క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సంజయ్ దత్ ఈ ఆసుపత్రిని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, అత్యాధునిక చికిత్సా పద్ధతుల గురించి ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో బసవతారకం ఆసుపత్రి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. క్యాన్సర్ కేర్ మిషన్‌పై సంజయ్ దత్ చూపిన ఆసక్తికి ధన్యవాదాలు తెలుపుతూ నారా బ్రహ్మణి ఈ - మిగతా2లో

## అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసులో కీలక పరిణామం



వార్త సాక్ష్యం:

అయోధ్య రామమందిర విరాళాల చోరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ రాజీనామాను ట్రస్టు బోర్డు ఆమోదించింది. చంపత్ రాయ్ స్థానంలో బజ్రంగ్ బాగ్రా - మిగతా2లో

## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు..

## వర్చువల్‌గా కోర్టుకు హాజరైన అల్లు అర్జున్



వార్త సాక్ష్యం:

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసుకు సంబంధించి టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ సోమవారం నాంపల్లి క్రిమినల్ కోర్టు ఎదుట వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో మరికొందరు నిందితులు విచారణకు గైర్హాజరు కావడంతో, న్యాయస్థానం తదుపరి - మిగతా2లో

## అదానీ పై కేసు పెట్టాల్సింది కాదు



వార్త సాక్ష్యం:

భారత్‌లో ప్రాజెక్టుల కోసం భారీగా లంచాలు ఇచ్చారని, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు పెట్టి ఉండాల్సింది కాదని అమెరికా న్యాయశాఖ పేర్కొంది. అసలు ఈ వ్యవహారంలో అమెరికా జాతీయ భద్రతకుగానీ, పెట్టుబడిదారులకుగానీ పైసా నష్టం జరగలేదని స్పష్టం చేసింది. - మిగతా2లో

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్



- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు
- భగీరథ్‌కు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరపు న్యాయవాది వాదన
- సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వివరణ
- నిందితుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రాసిక్యూషన్ వాదన

వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ముఖ్యంగా హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి. గొల్కొండ సమీపంలోని తారామతి బారాదరిని టూరిజం ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని ఆదేశించారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలన్నారు. వికారాబాద్‌లోని వీరభద్రస్వామి దేవాలయాన్ని డెవలప్ చేసి యాదాద్రి తరహాలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీ శాఖ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో భాగ్యనగరంలో ఎకో పార్కులను తీర్చిదిద్దాలని ఆజ్ఞాపించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. అర్బన్ ఫారెస్ట్ తరహాలో ఏర్పాట్లు చేయాలని, ఆ ప్రాజెక్టుల కోసం ప్రత్యేక అధికారిని నియమించి పనులను ముమ్మరం చేయాలన్నారు. పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, బ్రిడ్జిలపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవకాశం ఉంటే ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలన్నారు ముఖ్యమంత్రి. డిసెంబరులో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పైనా కసరత్తు ప్రారంభించాలని, సమ్మిట్ కోసం శాఖల మధ్య సమన్వయం కోసం కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కాగా, ఈ సమీక్షా సమావేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి హాజరయ్యారు.

# సంజయ్ దత్‌ను సన్మానించిన బాలకృష్ణ..

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ సోమవారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ.. సంజయ్ దత్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కుమార్తె, ఆసుపత్రి ట్రస్టీ అయిన నారా బ్రహ్మణి కూడా పాల్గొన్నారు. గతంలో క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సంజయ్ దత్ ఈ ఆసుపత్రిని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, అత్యాధునిక చికిత్సా పద్ధతుల గురించి ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో బసవతారకం ఆసుపత్రి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. క్యాన్సర్ కేర్ మిషన్‌పై సంజయ్ దత్ చూపిన ఆసక్తికి ధన్యవాదాలు తెలుపుతూ నారా బ్రహ్మణి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. “ఈ రోజు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించిన సంజయ్ దత్ గారికి ధన్యవాదాలు. మా నాన్నగారు నందమూరి బాలకృష్ణతో కలిసి మీకు స్వాగతం పలకడం సంతోషంగా ఉంది. ఆసుపత్రి లక్ష్యాలు, సేవలపై మీరు చూపిన ఆసక్తిని మేము ఎంతో అభినందిస్తున్నాము. అవసరమైన వారికి ఆశ, స్వస్థత, నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించాలనే మా ఆశయానికి మీ పర్యటన మరింత బలాన్నిచ్చింది” అని బ్రహ్మణి తన పోస్టులో పేర్కొన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు.. వర్చువల్‌గా కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

ఈ కేసులో మరికొందరు నిందితులు విచారణకు గైర్హాజరు కావడంతో, న్యాయస్థానం తదుపరి విచారణను జులై 29కి వాయిదా వేసింది. 2024 డిసెంబర్ 4న ‘పుష్ప 2: ది రూల్’ చిత్ర ప్రత్యేక ప్రదర్శన సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో రేవతి (35) అనే మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ బాలుడు సుదీర్ఘకాలం పాటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన చిక్కడపల్లి పోలీసులు, భద్రతా లోపాలు మరియు నిర్వాహకుల వైఫల్యాలను గుర్తించారు. ఈ మేరకు 2025 డిసెంబర్‌లో న్యాయస్థానానికి 500 పేజీల చార్జిషీట్‌ను పోలీసులు సమర్పించారు. ఇందులో అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా పేర్కొన్నారు. ఈ కేసులో థియేటర్ యాజమాన్యంతో పాటు, బన్నీ బౌన్సర్లు సహా మొత్తం 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. సోమవారం జరిగిన విచారణ సమయంలో అల్లు అర్జున్ ముంబైలో షూటింగ్‌లో ఉండటంతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యేందుకు కోర్టు అనుమతించింది. అప్పట్లో ఘటన జరిగిన అనంతరం అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయగా, ఆ తర్వాత ఆయనకు మధ్యంతర బెయిల్ లభించింది. బాధితురాలి కుటుంబానికి అల్లు అర్జున్, ఆయన కుటుంబ సభ్యులు మరియు ‘పుష్ప–2’ చిత్రబృందం ఆర్థిక సహాయాన్ని అందించారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్

పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాది కోర్టును కోరారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఇంకా పలువురు సాక్షులను విచారించాల్సి ఉందని తెలిపారు. ఈ దశలో బెయిల్ మంజూరైతే వారిపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. భగీరథ్ జైలులో ఉంటేనే దర్యాప్తు పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు. మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీసులు దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన తర్వాత ఆరోపణల తీవ్రత దృష్ట్యా అభియోగాలను సవరించినట్లు కోర్టుకు వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం పెంచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

# అదానీ పై కేసు పెట్టాల్సింది కాదు

భారత్‌లో ప్రాజెక్టుల కోసం భారీగా లంచాలు ఇచ్చారని, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు పెట్టి ఉండాల్సింది కాదని అమెరికా న్యాయ శాఖ పేర్కొంది. అసలు ఈ వ్యవహారంలో అమెరికా జాతీయ భద్రతకుగానీ, పెట్టుబడిదారులకుగానీ పైసా నష్టం జరగలేదని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ అమెరికాలో భారీగా పెట్టుబడులకు సిద్ధమైనందునే కేసు ఉప సంహరించు కుంటున్నారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఈ మేరకు అమెరికా జాతీయ (ఫెడరల్) కోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది. అంతేకాదు లోపభూయిష్టమైన ఈ కేసును పూర్తిగా ఉపసంహరించు కోవాలన్న తమ నిర్ణయాన్ని సమీక్షించడంలో కోర్టు పాత్ర కూడా పరిమితమేనని పేర్కొంది.

**భారీగా లంచాలు ఇచ్చారనే ఆరోపణలతో కేసు**

అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, మరో ఏడుగురిపై 2024లో బైడెన్ ప్రభుత్వ హయాంలో అమెరికా న్యాయశాఖ కేసు నమోదు చేసింది. వారు భారత ప్రభుత్వ అధికారులు, నేతలకు సుమారు రూ.2,300 కోట్లు(250 మిలియన్ డాలర్లు) లంచాలు ఇచ్చి భారీ ప్రాజెక్టులు పొందారని.. వాటితో పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించి వేల కోట్లు సమీకరించారని ఆరోపించింది. ఆ సమయంలో అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ. 1,700 కోట్లు (175 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు సమీకరించిందని పేర్కొంది. అమెరికా పెట్టుబడిదారుల ప్రయోజనాలు ముడిపడి ఉన్న దృష్ట్యా అదానీ వ్యవహారంపై విచారణ చేపట్టాలని ఫెడరల్ కోర్టును కోరింది. ఈ వ్యవహారం అప్పట్లో కలకలం రేపింది. అయితే బైడెన్ దిగిపోయి ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక..ఈ వ్యవహారం మెత్తబడింది. ఆ కేసును ఉప సంహరించుకుంటామని ఫెడరల్ కోర్టుకు అమెరికా న్యాయశాఖ కొన్ని నెలల క్రితమే నివేదించింది. కారణాలను వివరిస్తూ న్యాయశాఖ తాజాగా 10 పేజీల అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఈ కేసు విచారణ చట్టపరంగా లోపభూయిష్టమని, దౌత్యపరంగా ప్రతికూల ప్రభావం చూపుతుందని అఫిడవిట్‌లో అమెరికా న్యాయశాఖ ప్రిన్సిపల్ అసోసియేట్ డిప్యూటీ అటార్నీ జనరల్ ట్రెంట్ మెక్‌కాటర్ వివరించారు. “కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలన్న న్యాయశాఖ నిర్ణయాన్ని సమీక్షించడంలో కోర్టు అధికారం కూడా పరిమితమే” అని మెక్‌కాటర్ తెలిపారు. కేసు ఉప సంహరణకు కారణాలను వివరిస్తూ.. అదానీపై ఆరోపణలకు సంబంధించిన వ్యవహారమంతా భారత్‌లోనే జరిగిందని, భారత అధికారులు దర్యాప్తు చేపట్టి చర్యలు చేపట్టాల్సినంత తప్పులేమీ లేవని తేల్చారని మెక్‌కాటర్ పేర్కొన్నారు. కేసులో పేర్కొన్న సాక్ష్యాలు, ఆధారాలన్నీ విదేశాల్లో(భారత్‌లో) ఉన్నాయని, ఆరోపణలను నిరూపించడంలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. వీటన్నింటి నేపథ్యంలో కేసు ఉపసంహరణకు నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. అంతేకాదు అమెరికా ప్రపంచానికే పోలీసు అన్నట్టు వ్యవహరించడం దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. విదేశాల్లోని వ్యవహారాలతో వనరులను వృథా చేసుకోవడం కంటే.. అమెరికా అంశాలపై దృష్టిపెట్టడం మంచిదని పేర్కొన్నారు.

# కాళేశ్వరం పేరుతో కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారు

మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం పేరుతో ఆయన డ్రామాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజల పై ప్రేమ లేదని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాం లోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా..? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు.

## బీజేపీ నేతలు రాముడి హుండీలోని సొమ్మును కూడా లూటీ చేశారు

దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు తమ స్తోమతకు తగినట్లుగా రామయ్య గుడి కోసం విరాళాలు ఇస్తే, కమలం పార్టీ నేతలు ఆ సొమ్మును కూడా వదలకుండా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. “బీజేపీ నాయకులు శ్రీరాముడి పేరును, అక్షింతలను అడ్డం పెట్టుకుని ఇళ్ల వెంట తిరిగి విరాళాలు వసూలు చేశారు. తీరా చూస్తే ఆ నిధుల్లోనే కోట్లాది రూపాయల అవినీతికి తెరలేపారు. దేవుడి హుండీలోని సొమ్మును సైతం లూటీ చేయడం దేశ ప్రజలందరినీ అవమానించడమే” అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతల అసలు రంగును, వారి అవినీతి అక్రమాలను అక్కడి స్థానిక ప్రజలు ముందే గుర్తించారని... అందుకే అయోధ్య పరిధిలోని లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిని అక్కడి ఓటర్లు ఓడించి బుద్ధి చెప్పారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. భక్తి వేరు, రాజకీయం వేరని స్పష్టం చేసిన మంత్రి... ఈ విరాళాల కుంభకోణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లదే పూర్తి బాధ్యతని అన్నారు. దేవుడి పేరుతో సాగించిన ఈ పెద్ద స్కాంపై బీజేపీ తక్షణమే స్పందించాలని, దేశ ప్రజలందరికీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో రాజకీయ వ్యాపారం చేసే శక్తులను ప్రజలు ఇకనైనా గుర్తించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసులో కీలక పరిణామం

ప్రస్తుతం బాగ్రా విశ్వహిందూ పరిషత్ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ అయిన ఆయన గతంలో ప్రభుత్వ రంగ సంస్థ నాల్కోకు కూడా నేతృత్వం వహించారు. ఆర్థిక రంగం, పరిపాలనలో ఆయనకు ఉన్న అనుభవం ట్రస్టు నిర్వహణకు విశేషంగా ఉపయోగపడుతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. పరిపాలన, ఆర్థిక అంశాలపై మంచి పట్టున్న వారిని రంగంలోకి దింపే ప్రయత్నంలో బాగ్రాకు ఈ బాధ్యతలు దక్కినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. చంపత్ రాయ్ జనరల్ సెక్రటరీ పదవి నుంచి తప్పుకున్నప్పటికీ ట్రస్టీగా కొనసాగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక, జనరల్ సెక్రటరీగా బాగ్రా పేరును ప్రకటించేందుకు కొంత సమయం పడుతుందని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. జులై 19–20 తేదీల్లో జరగనున్న వీహెచ్‌పీ ద్వైవార్షిక సమావేశాల్లో ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విరాళాల చోరీ ఉదంతం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో చంపత్ రాయ్‌తో పాటు అనిల్ మిశ్రా అనే ట్రస్టీ కూడా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు తమ రాజీనామాలు సమర్పించారు. ఈ కేసుపై ప్రస్తుతం సిట్ దర్యాప్తు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సిట్ తన ప్రాథమిక నివేదికను సమర్పించింది. విరాళాలను లెక్కించే సిబ్బంది నిధులను ఎలా దారి మళ్లించారనే విషయాలను తన నివేదికలో పేర్కొంది.

## విశాఖలో ‘బే సిటీ’.. అమరావతి, తిరుపతిలో స్పోర్ట్స్ సిటీలు

రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ఏర్పాటు చేసిన మూడు ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధిపై సోమవారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉద్యాన పంటలతో కడప జిల్లా లింగాల మండలం సాధించిన అద్భుత ప్రగతిని స్ఫూర్తిగా తీసుకుని, మొత్తం రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతాలను తలదన్నేలా, లింగాల మండలంలో ప్రజల తలసరి ఆదాయం రూ. 7.30 లక్షలుగా ఉండటం ఉద్యాన పంటల సత్తాకు నిదర్శనమని సీఎం అన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ (టీఈఆర్) అభివృద్ధికి హార్టికల్చర్ ఒక గ్రోత్ ఇంజిన్‌గా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలో 25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలని ఆదేశించారు.

**ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్‌లు**

విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఇప్పటికే ఆవిష్కరించగా, రాబోయే ఆరు నెలల్లో అమరావతి, తిరుపతి రీజియన్లకు కూడా మాస్టర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ ముసాయిదా ప్రణాళికలను ప్రజలు, ప్రజాప్రతినిధుల ముందు ఉంచి, వారి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే తుదిరూపు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి జిల్లాకు రెండు నెలల్లోగా ‘డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్’ రూపొందించాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ఉన్న వనరులు, అవకాశాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు నిర్దేశించారు.

**‘వైజాగ్ బే సిటీ’.. పర్యాటక సర్క్యూట్‌లు**

విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో 51.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ‘వైజాగ్ బే సిటీ’ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్–ఇన్నోవేషన్, గ్లోబల్ టాలెంట్–ఎలైట్ లివింగ్ అనే మూడు మూలస్తంభాలపై ఈ నగరాన్ని నిర్మించాలని సూచించారు. ఇక్కడ 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. రాబోయే మూడు నెలల్లో విశాఖలో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అరకు–పాడేరు–విశాఖను ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని, సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన నగరాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/29/A9153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## కురుకుంద గ్రామంలో "డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం"

**-వైద్యాధికారి డాక్టర్ గోపాల్ నాయక్**




ఆత్మకూరు జులై 6 వార్త సాక్ష్యం

సోమవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో కొట్టాల చెరువు ఆరోగ్యశాఖ డెంగ్యూ పై గ్రామ ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఇళ్లలో, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు పెరగకుండా చూసుకోవాలని, రాత్రి వేళ శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం వల్ల దోమ కాటు నుండి రక్షించు కోవచ్చని తెలిపారు... జ్వరం సోకిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు, హెల్త్ సూపర్ వైజర్ సరోజ, ఆరోగ్య కార్యకర్తలు విశ్వనాథ్, రత్నమ్మ, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ సేవలకు ఇక బ్రేక్

**-ఉద్దేశపూర్వకంగానే అడ్డుకున్న టీడీపీ నేతలు..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి**




నంద్యాల జులై 6 వార్త సాక్ష్యం

నంద్యాల ప్రజల గుండెల్లో మరో సేవా సంస్థ మూతపడింది..! రాజకీయ కక్షసాధింపుల మధ్య.. ఒక అద్భుతమైన ప్రజా సేవకు బ్రేక్ పడింది..! దాదాపు 28 ఏళ్లుగా నంద్యాల ప్రజలకు సేవలందిస్తూ.. అండగా నిలిచిన శిల్పా సేవాసమితి ఆశయాల పై.. అధికార పక్షం రాజకీయాల ముళ్ళకంచె వేసింది..! నంద్యాల నడిబొడ్డున పేద, మధ్యతరగతి వర్గాలకు నమ్మకమైన ఆదర్శంగా నిలిచిన "శిల్పా సహకార్ సూపర్ మార్కెట్" ఇకపై కనిపించదు.. సేవలందించదు..! పంతాలు.. పట్టింపులు.. రాజకీయ కక్షల మధ్య ఈ సూపర్ మార్కెట్‌ను బలవంతంగా మూసివేయించారంటూ.. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల ప్రజలకు సేవ చేయలేకపోతున్నామంటూ మీడియా సాక్షిగా క్షమాపణలు కోరారు..!"28 సంవత్సరాలుగా మా నాన్నగారు శిల్పా మోహన్ రెడ్డి గారు నంద్యాల ప్రజల కోసం ఈ సేవా సమితిని నడిపారు. 23 ఏళ్లుగా పాడుబడిపోయిన మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్‌ను మా సొంత ఖర్చులతో రిపేర్ చేసి.. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఒక సహకార సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేశాం. 2009 నుంచి ఏ రోజూ, ఏ ప్రభుత్వం కూడా దీనిపై కక్ష సాధింపులు చేయలేదు. కానీ ఈరోజు.. కేవలం మాపై ఉన్న రాజకీయ కక్షతోనే ఉద్దేశపూర్వకంగా ఖాళీ చేయించారు. నంద్యాల ప్రజలారా.. మమ్మల్ని క్షమించండి.. మీకు ఇకపై మేము ఈ సేవలు అందించలేకపోతున్నాం..." రాజకీయ కక్షలు నాయకుల మధ్య ఉండాలి.. కానీ పేదల పొట్ట కొట్టేలా మారకూడదు. శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ మూతపడటంతో.. కేవలం ఒక బోర్డు మాత్రమే పడిపోలేదు.. అక్కడ నమ్ముకుని బతుకుతున్న 45 మంది పేద మహిళల ఉపాధి రోడ్డున పడింది..! ఆ కుటుంబాల దీనస్థితికి ఎవరు సమాధానం చెప్తారు? ఇదేనా మీ అభివృద్ధి? గతంలో డాక్టర్ వైఎస్సార్ కళ్యాణమండపం ద్వారా పేదలు కేవలం 5 వేల నుండి 9 వేలకే పెళ్లిళ్లు చేసుకునేవారు. కానీ దాన్ని చేజిక్కించుకుని, ఈరోజు ఆ ఫీజును అక్షరాలా లక్షన్నరకు పెంచేసి పేదల రక్తాన్ని పిండుతున్నారు..! చేతనైతే సేవ చేయండి.. అంతేకాని.. సేవ చేసేవాళ్లకు డ్డుపడకండని శిల్పా రవి రెడ్డి మండిపడ్డారు. ఐపీఎల్ వేలాన్ని తలపించేలా.. కేవలం శిల్పా సేవాసమితిని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ వేలం పాటలు సాగాయని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన మార్కెట్ యార్డ్ స్థలాన్ని.. ఎకరాకు కేవలం వెయ్యి రూపాయల చొప్పున 33 ఏళ్ల లీజుకు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏంటి? వక్ఫ్ భూములను ముస్లింల సంక్షేమానికి వాడకుండా.. ఎస్పీ కార్యాలయానికి ఇవ్వడం ఎంతవరకు సబబు? మీకు అంతగా కావాలంటే.. మీ పార్టీ కార్యాలయం కోసం చూసుకున్న నూనెపల్లె మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎస్పీ ఆఫీస్‌కు ఇవ్వొచ్చు కదా అని శిల్పా రవి రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ప్రజలకు జరిగే సేవ శాశ్వతంగా ఉండిపోతుంది. ఒక మంచి వ్యవస్థను కూల్చేసి సాధించే రాజకీయం ఎవరికి లాభం? 45 మంది మహిళల కన్నీళ్లు.. వేలాది మంది నంద్యాల ప్రజల ఆవేదన.. ఎటు దారితీస్తుంది? నంద్యాల ప్రజల గుండెల్లో రేగిన ఈ మంటకు.. అధికార పక్షం సమాధానం చెప్తుందా? "సేవను ఆపడం రాజకీయం అనిపించుకోదు.. కక్షసాధింపు మాత్రమే అవుతుందన్నారు!"

# నా ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం





**-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**
**-వైసీపీకి బిగ్ షాక్.. టీడీపీలో చేరిన మైనార్టీ యువనేత సుల్తాన్ బాషా**
**-ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన 9వ వార్డు మాజీ కౌన్సిలర్ సుల్తాన్ బాషా మరో 80 కుటుంబాలు**
**-తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బుడ్డా**
**-సుల్తాన్ చేరిక ఆరంభం మాత్రమే.. త్వరలో మరిన్ని చేరికలు**
**-రాజకీయ వ్యాపారస్థులకు మన కష్టసుఖాలు తెలియవు**
**-అభివృద్ధి స్వాప్నికుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాజీ వార్డు కౌన్సిలర్ సుల్తాన్**

ఆత్మకూరు జులై 6 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గం ప్రజలకు నా ప్రాణం ఉన్నంతవరకు రాజకీయ సేవలు అందించే విధంగా ముందు ఉంటానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ భాష వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో దాదాపు 80 కుటుంబాలకు పైగా పార్టీలో చేరారు ముందుగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి భారీ గజమాలతో పార్టీలో చేరే కుటుంబాలు పెద్ద ఎత్తున పూలమాలతో సన్మానం చేసి ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం విద్య వైద్యం అందించడమే టిడిపి ఆశయమని కొనియాడారు శ్రీశైలం నియోజకవర్గం లో ప్రజలకు శాశ్వతమైన అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజలతోనే నా ప్రాణం పోయేవరకు రాజకీయాలు కొనసాగిస్తానని గుర్తు చేశారు రైతన్నల శ్రేయస్సు కోసం గత టిడిపి ప్రభుత్వం సిద్దాపురం చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి రైతన్నల సాగుకు రెండు కార్ల పంటలకు సాగునీరు అందించిన చరిత్ర బుడ్డా కుటుంబానికే దక్కిందని అన్నారు అప్పటి టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపు 17 కోట్ల నిధులతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు ఆత్మకూరు పురపాలక సంఘంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులు చేపట్టేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు పట్టణ ప్రజల మంచినీటి అవసరాల కోసం 140 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ పరిపాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని వివరించారు వైసిపి పార్టీలో అభివృద్ధి జరగకపోవడంతోనే నాయకత్వ లోపాలతో వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరికలు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వైసిపి పార్టీ నేతలకు ఘాటుగా సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల గోవింద్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం టిడిపి పార్టీ సమన్వయకర్త వై. యుగంధర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ టిడిపి నాయకులు పటాన్ నాగూర్ ఖాన్, వెంకటాపురం టిడిపి సీనియర్ యువ నాయకులు మహానంది రాజేంద్రారెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు, కలిముల ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్,ఏ. షాబుద్దీన్,టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్లాపురం భాష, మండల అధ్యక్షుడు, రవీంద్రబాబు, మహానంది రాజేంద్రరెడ్డి, దినకరరావు, కోయ హోటల్ మున్నా, సిద్ధపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, బాపనంతపురం టిడిపి రాష్ట్ర సోషల్ మీడియా యువ నాయకుడు గ్రంధి వేముల మహేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కురుకుందలో ఘనంగా 'జలధార - జల హారతి'





**-రూ.60 లక్షలతో మోడల్ ట్యాంక్‌గా మాచ వీరప్ప చెరువు**
**-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

ఆత్మకూరు జులై 6 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని జల వనరుల రూపురేఖలను మార్చేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార - జల హారతి' కార్యక్రమంలో భాగంగా మండలంలోని కురుకుంద గ్రామంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. గ్రామంలోని చారిత్రాత్మక మాచ వీరప్ప చెరువును రూ.60 లక్షల భారీ వ్యయంతో ఒక మోడల్ ట్యాంక్ గా అభివృద్ధి చేసే పనులకు శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి చెరువు కట్టపై శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన స్వయంగా ప్రొక్లయిన్ (జెసిబి) వాహనాన్ని నడిపి, మట్టిని తవ్వి అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా రంగంలోకి దిగి యంత్రాన్ని నడపడం అక్కడికి చేరిన గ్రామస్తులను, కార్యకర్తలను ఎంతగానో ఆకటు ్టకుంది. మోడల్ ట్యాంక్‌గా రూపాంతరం.జఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.60 లక్షల వ్యయంతో మాచ వీరప్ప చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, గ్రామానికి ఒక అందమైన ఆకర్షణగా, మోడల్ ట్యాంక్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు విస్తృతంగా పూడికతీత పనులు చేపడతానన్నారు. రాబోయే వర్షాకాలానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువు కట్టలను బలోపేతం చేసి, పటిష్టమైన పిచ్చింగ్ పనులు నిర్వహిస్తామన్నారు. రైతాంగానికి సాగునీరు, గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. 'జలధార – జల హారతి' ద్వారా నియోజకవర్గంలోని అన్ని జల వనరులను పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తుల్లో హర్షాతిరేకాలు దశాబ్దాలుగా సరైన ఆధరణ లేక పూడికకు గురైన మాచ వీరప్ప చెరువుకు రూ.60 లక్షలు కేటాయించి, మోడల్ ట్యాంక్‌గా మార్చేందుకు



చొరవ చూపిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి కురుకుంద గ్రామస్తులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీయే కూటమి నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమోక్ష రామచంద్ర స్వామి దేవస్థానంలో తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు



నంద్యాల జులై 6 వార్త సాక్ష్యం

నంద్యాల పట్టణం, బాల్కొండ హాల్ వద్ద సోమవారం మోక్షరామచంద్ర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానశీ హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 7వ తేదీ నుండి మూడు రోజులు ప్రముఖ ధార్మిక ప్రవచకులు,





సంస్కృత పండితులు, భక్తిఛానల్ వ్యాఖ్యాత డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్తసమాజంచే ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు డి.మధు సుధన్ రావు, డి.రాంప్రసాద్, వీరన్న, రామ్మూర్తి, శ్రీనివాసులు, పవన్ కుమార్, శంతన్, మనోజ్, నవనీత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి





**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఫరూక్ ఏపీ పెన్షనర్ల సంఘం వినతి**

**నంద్యాల, జూలై 06 వార్త సాక్ష్యం**

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ (నంద్యాల జిల్లా శాఖ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యల వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, ఐఆర్ ప్రకటించాలని . ఉద్యోగుల హెల్త్ కార్డ్ వ్యవస్థను మెరుగుపరచాలని , పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు మరియు పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని . కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని . సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు.. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ పై అంశాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా బ్రాంచ్ డిస్టిక్ ప్రెసిడెంట్ కె రామసుబ్బయ్య , అసోసియేషన్ ప్రెసిడెంట్ గఫార్, సెక్రటరీ మేకల లింగస్వామి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తోటరామయ్య, ట్రెజరర్ కాసిం వలి, వైస్ ప్రెసిడెంట్ డీకయ్య , జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వరరాజు, రవీంద్రనాథ్, జనార్ధన్, సుధాకర్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారం కోసం సామాజిక శంఖారావాన్ని జయప్రదం చేయండి: సిపిఎం

**ఆత్మకూరు జులై 6 వార్త సాక్ష్యం**

కులాన్ని రాజకీయ పావుగా వాడుతున్న పాలక పార్టీలు కుల వ్యవస్థను బలపరిచే మతోన్మాద కుట్లను ఎదుర్కొని, దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలని, దళితుల హక్కుల కోసం ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషికి చివరి గౌరవమైన స్మశానవాటికలు కూడా లేక దళితులు తీవ్ర వివక్ష గురవుతున్నారని, గౌరవప్రదమైన అంత్యక్రియల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం సిపిఎం పార్టీ అనేక సంవత్సరాల నుంచి కృషి చేస్తుందని అన్నారు. దళితులపై వివక్షకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కావాలని 1997 98లో సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారని అన్నారు. ఆ విచారణలో అనేక అమానవీయ అంశాలు వెలుగులోకి వచ్చాయని వాటిలో ముఖ్యమైనది ఇప్పటికీ రాష్ట్రంలో దళితవాడలకు స్మశానవాటికలు ఏర్పాటు కొరకు తెచ్చిన జీవో 1235 విడుదల చేసింది కానీ ఆచరణలో ఆ జీవో అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వాలు కులాన్ని రాజకీయ పావుగా వాడుకుంటున్నాయి. కుల నిర్మూలన జరగాలంటే కుల అస్తిత్వం పోవాలని అందుకు కులాంతర వివాహాలే మార్గమని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పారు. కానీ ఇప్పటికీ 11 శాతం మాత్రమే కులాంతర వివాహాలు జరుగుతున్నాయని అన్నారు. ఆధునికత పెరిగిన ఇప్పటికీ వేరే కులస్తులను పెళ్లి చేసుకుంటే పరువు పేరుతో హత్యలకు తెగబడుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వేరువేరు శాఖలకు మళ్లిస్తున్నారని దళితులు ఎదుర్కొంటున్న వివక్ష సామాజిక సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ నిర్వహించేటువంటి సామాజిక శంఖారావంలో దళితులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు సిపిఎం పార్టీగా కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు ఎం నాగేశ్వరరావు నరసింహ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు షేబా,ఏ. రణధీర్, నరసింహ, రత్నమయ్య, స్వామన్న, నక్కి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శ్రీ రామాలయ పునర్నిర్మాణానికి వైభవంగా భూమిపూజ





**-శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన వేద పండితులు**
**-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి చొరవతో ఆలయ పూర్వవైభవానికి శ్రీకారం**
**-భారీగా తరలివచ్చిన రామభక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు**

**ఆత్మకూరు జులై 6 వార్త సాక్ష్యం**

పట్టణ నడిబొడ్డున కొలువై, గత దశాబ్దకాలంగా సరైన ఆదరణ, నిత్య పూజలు లేక వెనుకబడిన శ్రీ రామాలయానికి ఎట్టకేలకు పూర్వవైభవం సంతరించుకోనుంది. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఈ చారిత్రాత్మక ఆలయ పునర్నిర్మాణ పనులకు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా అంకురార్పణ జరిగింది. శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.

**-ఎమ్మెల్యే చొరవతో కదిలిన అడుగులు**

దశాబ్ద కాలంగా పూజలు నోచుకోక, పునర్నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ఈ ఆలయ దుస్థితిపై స్థానిక భక్తులు, హిందూ సంఘాలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల మనోభావాలను గౌరవించిన ఆయన, ఆలయ పునర్నిర్మాణాన్ని ఒక ప్రతిష్టాత్మక బాధ్యతగా స్వీకరించారు. ఆయన ప్రత్యేక చొరవ, సంకల్పంతోనే నేడు ఆలయ నిర్మాణ పనులకు బలమైన అడుగులు పడ్డాయి.

**-వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్త పూజలు**

పునః నిర్మాణ భూమిపూజ నేపథ్యంలోఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద పండితులు, అర్చక స్వాములు మంగళవాయిద్యాలు, పవిత్ర వేద మంత్రోచ్ఛారణల నడుమ భూమిపూజ, హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్వయంగా పూజల్లో పాల్గొని, ఆలయ శంకుస్థాపన శిలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆ శ్రీరామచంద్రుడి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ఈ ఆలయం త్వరగతిన పూర్తయి భక్తులతో కళకళలాడాలని ఆకాంక్షించారు.



**-రామనామ స్మరణతో మార్మోగిన ప్రాంగణం**

ఈ పునః ప్రతిష్ఠా మహోత్సవానికి ఆత్మకూరు పట్టణం నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా రామభక్తులు, మహిళలు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు టిడిపి నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రామనామ స్మరణతో బస్టాండ్ ఆవరణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ చేశారు. దశాబ్దాల కల నెరవేరుతున్నందుకు భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం వాసుదేవ రెడ్డి, కమతం రాజశేఖర్ (సీనియర్ జర్నలిస్టు,) వినోద్ కుమార్, మహేష్ ఆచారి, రాజు, హిందూ సంఘాలు పట్టణ ప్రజలు ఆర్టీసీ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మారుమూల ప్రాంతం నుండి జిల్లా స్థాయి నాయకత్వం వరకు చిన్న నాగేశ్వరరావు ప్రస్థానం

**-ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం**
**-ఆత్మకూరు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘన సన్మానం**





**ఆత్మకూరు జులై 6 వార్త సాక్ష్యం**

మారుమూల ప్రాంతం నుండి జిల్లా స్థాయి నాయకత్వం వరకు చిన్న నాగేశ్వర ప్రస్తానం స్ఫూర్తిదాయకమని ఆత్మకూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఇండియన్ సభ్యులు అన్నారు. కర్నూలు నగర కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్న నాగేశ్వరరావును జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణంగా ఒక వ్యక్తి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అదృష్టం, అవకాశాలు తోడుండాలని అంటారు. కానీ, సమాజంలో ఎందరో సామాన్యులు తమ కష్టంతో, పట్టుదలతో అసాధారణ విజయాలను అందుకుంటుంటారు. అటువంటి వారిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీడబ్ల్యూజేయూ) జిల్లా స్థాయి నాయకులు చిన్న నాగేశ్వరరావు ఒకరు. మారుమూల ప్రాంతంలో జన్మించిన ఆయన, అనేక సవాళ్లను అధిగమించి నేడు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం గళమెత్తుతున్న తీరు ఎందరికో ఆదర్శం అని కొనియాడారు.సాధారణ మధ్యతరగతి కుటుంబంలో, కనీస సౌకర్యాలు కూడా సరిగ్గా లేని మారుమూల ప్రాంతంలో జన్మించిన నాగేశ్వరరావు బాల్యం ఎంతో కష్టతరంగా గడిచిందని తెలిపారు. చదువుకునే రోజుల్లోనే సమాజంలోని సమస్యలను దగ్గరగా గమనించిన ఆయనకు, ప్రజల గొంతుకగా మారాలనే ఆశయం బలంగా నాటుకోవడం తో జర్నలిజం రంగంపై ఉన్న మక్కువతో, ఆ రంగంలోకి అడుగుపెట్టి తనదైన ముద్ర వేశారన్నారు. కవలం వార్తలు రాయడమే కాకుండా, తన తోటి జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమన్నీ , ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (APWJU) వేదికగా ఆయన అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, మరియు వృత్తిరీత్యా ఎదుర్కొనే భద్రతా సమస్యల పట్ల ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడంలో క్షేత్రస్థాయిలో పనిచేసే చిన్న చిన్న రిపోర్టర్లందరినీ ఏకం చేసి, ఒక శక్తివంతమైన వేదికగా యూనియన్‌ను తీర్చిదిదడం లో కీలక పాత్ర పోషించనుడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఈశ్వర్ , ఓబులేసు,నాగరాజు ,చంద్ర , శివ ,మల్లయ్య ఎస్కే సైపుద్దీన్, అన్వర్, వహీద్, ఖాదర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన జీజీహెచ్ కానిస్టేబుల్ లక్ష్మణరావు



**కామారెడ్డి, జూలై 6,వార్త సాక్ష్యం**

కామారెడ్డి జీజీహెచ్ పోలీస్ ఔట్ పోస్ట్ కౌంటర్లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ లక్ష్మణ్ రావు మానవత్వం చాటారు. వివరాలు ఇలా ఉన్నాయి. క్షతగాత్రుడి వస్తువులు అందజేత తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామానికి చెందిన అంబీర్ లక్ష్మణ్ రావు సోమవారం నిజామాబాద్లో ఫంక్షన్కు వెళ్లాడు. తిరిగి బైక్పై కామారెడ్డికి వస్తుండగా గన్నారం ప్లాంట్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన తలకు బలమైన గాయం కావడంతో పాటు ఒక కాలు విరిగింది. ప్రమాదంలో సృహ కోల్పోవడంతో అంబులెన్స్లో జీజీహెచ్కుతరలించారు. ఆస్పత్రిలో అతనికి ప్రస్తుతం చికిత్స కొనసాగుతోంది. అయితే లక్ష్మణ్ రావు వద్ద ఉన్న పర్సులో 3 తులాలు బంగారు పుస్తెల తాడు, రూ. 2,550 నగదు ఉండగా వాటిని జాగ్రత్త చేసిన కానిస్టేబుల్ లక్ష్మణ్ రావు బాధితుడి కొడుకు గోపిరావుకు అందజేశారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
మంగళవారం 7 జూలై 2026

# స్వర్ణోత్సవ వేళ నేతన్నలకు వరాల జల్లు








-చేనేతలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి సవిత
-త్వరలో 'నేతన్న భరోసా' అమలు
- చేనేత సహకార సంఘాలకు రూ.6.50 కోట్ల బకాయిలు
- ఈ నెల 15న రూ.4కోట్లు, ఆగస్టు మొదటి వారంలో రూ.2.50 కోట్ల బకాయిల చెల్లింపు
- నేతన్నలకు పెట్టుబడి భారం తగ్గించేలా నూలు సరఫరా
-చేనేతలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యం
-ఆప్కోకు పూర్వ వైభవం తీసుకొస్తాం
-చేనేత బ్రాండ్ అంబాసిడర్లగా చంద్రబాబు, పవన్, లోకేశ్ : మంత్రి సవిత
-మంగళగిరిలో ఘనంగా ఆప్కో స్వర్ణోత్సవ వేడుకలు

అమరావతి జులై 6 వార్త సాక్ష్యం

ఆప్కో స్వర్ణోత్సవం సందర్భంగా నేతన్నలకు, చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వరాల జల్లు కురిపించారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ పూర్తయిందన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీన రూ.4 కోట్లు, వచ్చే నెల మొదటివారంలో మరో రూ.2.50 కోట్లు బకాయిలు అందజేయనున్నామన్నారు. నేతన్నలకు పెట్టుబడి భారం తగ్గించేలా ఆప్కో ద్వారా నూలు అందజేసే ఆలోచన చేస్తున్నామన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో ఆప్కో బలోపేతానికి చర్యలు తీసుకున్నామన్నారు. మంగళగిరిలోని ఆప్కో తోటలో ఆ సంస్థ స్వర్ణోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తాను చేనేత, జౌళి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆప్కో స్వర్ణోత్సవాలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఏ లక్ష్య సాధనకు ఆప్కోను ఏర్పాటు చేశారో ఆ దిశగా సీఎం చంద్రబాబునా యుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కష్టపడుతున్నా రన్నారు. ఎన్న ఎన్టీఆర్ జనతా వస్త్రాల పేరుతో చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూనే, ఏపీ చేనేత రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళుతున్నారన్నారు. ఆప్కోలో చేపట్టిన డిజిటలైజేషన్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించిందన్నారు. ఆప్కోను లాభాల పట్టేలా ప్రక్షాళన చేపట్టామన్నారు. నేటితరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని, చేనేత రెడీమెడీ వస్త్రాలను అమ్మకాలు చేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణను నేతన్నలకు అందజేస్తున్నామన్నారు. నేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా డైయింగ్, బ్లీచింగ్ ఛార్జీలు, టవల్స్, ఇతర వస్త్రాల నేత ఛార్జీలు పెంచామన్నారు. త్వరలో నేతన్న భరోసా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే ప్రారంభమైందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, ఆప్కో బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రెడీమేడ్ వస్త్రాల తయారీపై చేనేతలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.






**-త్వరలో రూ.6.50 కోట్ల బకాయిల చెల్లింపు**

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, 2014-19లో సీఎం చంద్రబాబునాయుడు పాలన చేనేత రంగానికి స్వర్ణయుగం లాంటిందన్నారు. తరవాత వచ్చిన జగన్ ...అన్ని వ్యవస్థల మాదిరిగానే చేనేత రంగాన్ని భ్రష్టుపట్టించారన్నారు. ఆప్కో పేరు మీద తీసుకొచ్చిన రూ.100 కోట్లను జగన్ పక్కదారి పట్టించారన్నారు. ఇప్పుడు ఆ బకాయి భారం ఆప్కోపై పడిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా చేనేత సహకార సంఘాల కొనుగోలు చేసిన వస్త్రాలకు నగదు చెల్లిస్తున్నామన్నారు. ఈ నెల 15న సంక్షేమ హాస్టళ్లకు అందజేసిన దుప్పట్లు, ఇతర వస్త్రాలకు చెందిన రూ.4 కోట్ల బకాయిలను చెల్లించనున్నామన్నారు. వచ్చే నెల మొదటివారంలో సాధారణ చేనేత ఉత్పత్తులకు రూ.2.50 కోట్లను చెల్లించనున్నట్లు తెలిపారు. ఆప్కో బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఆ సంస్థకు పూర్వ వైభవం తీసుకొస్తామని మంత్రి సవిత తెలిపారు.

**-చేనేత బ్రాండ్ అంబాసిడర్లగా చంద్రబాబు, పవన్, లోకేశ్**

అందరూ చేనేత వస్త్రాలు ధరించాలంటూ చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. రాష్ట్రంలో చేనేత రంగానికి ఆ ముగ్గురూ బ్రాండ్ అంబాసిడర్లగా వ్యవహరిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగానికి మరోసారి స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఏటా త్రిఫ్ట్ ఫండ్ కింద రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఆప్కో కొనుగోలు చేసే వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయించామన్నారు. 15 శాతం సబ్సిడీతో నూలు అందజేస్తున్నామన్నారు. నేతన్నలకు పెట్టుబడి భారం తగ్గించేలా ఆప్కో ద్వారా నూలు అందజేసే ఆలోచన కూడా చేస్తున్నామన్నారు. చేనేతలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఆప్కో చరిత్రలో మొట్టమొదటిసారిగా టీటీడీతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన చేనేత సహకార సంఘాలు ముందుకొస్తే... టీటీడీకి అవసరమైన దుశ్శాలువాలు, చీరలు, జాకెట్లు, కండువాలు పంపిణీ చేసే ఆర్డర్ ఇస్తామని మంత్రి సవిత తెలిపారు. అనంతరం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత సహకార సంఘాల ప్రతినిధులను మంత్రి సవిత సత్కరించారు. ఆప్కోలో పనిచేసే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రూ.1.20 లక్షల విలువ చేసే బెనిఫిట్స్ ను చెక్ రూపంలో మంత్రి సవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ప్రతినిధులు, పలు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, పేరేపి ఈశ్వర్, ఆకాశపు స్వామి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ధనుంజయ రావు, పెద్ద సంఖ్యలో నేతన్నలు, పాల్గొన్నారు.

# ఆర్టీజీ కేంద్రం నుంచి ఇక 24 గంటల సేవలు...

ప్రజా సమస్యలపై రియల్ టైమ్‌లో స్పందించాలని అధికారులకు సీఎం ఆదేశం
పీజీఆర్ఎస్ కింద పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి
పట్టణ ప్రాంతాల్లో జీరో వేస్ట్ లక్ష్యంగా మూడు నెలల్లో చెత్త తొలగింపు
గంజాయిపై ఉక్కుపాదం మోపాలి, మహిళల భద్రతకు పెద్దపీట
మారుమూల గ్రామాల్లో కమ్యూనికేషన్ టవర్ల ఏర్పాటుకు కార్యాచరణ

జులై 6 వార్త సాక్ష్యం

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై రియల్ టైమ్‌లోనే స్పందన ఉండాలని, ప్రభుత్వ సేవల్లో వేగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఐదు రోజుల జిల్లాల పర్యటన ముగించుకుని అమరావతికి చేరుకున్న ఆయన, సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పురపాలక, పంచాయితీరాజ్, హోం, ఎక్సైజ్ వంటి కీలక శాఖల పనితీరు, ప్రజా సేవల్లో నాణ్యతపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వేగంగా స్పందించగలిగితేనే పౌరులకు మెరుగైన సేవలు అందించగలమని, పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన అన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం నుంచి ప్రజలకు వాస్తవ సమయంలోనే స్పందన అందాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సముద్ర తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనను ఉదాహరణగా చూపుతూ, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వివిధ ప్రభుత్వ విభాగాలు ఎంత తక్షణమే సమన్వయంతో స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆధ్వర్యంలో తరచూ మల్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమావేశాలు జరగాలని సూచించారు. ఆర్టీజీ కేంద్రం 24 గంటలూ ప్రజలకు సేవలందించేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. "ఏఐ మెథడాలజీ ద్వారా చిత్తూరు జిల్లాలో సంతృప్తి స్థాయి నమోదు చేస్తున్నాం. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం వల్ల ప్రజాభిప్రాయం నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. నియోజకవర్గ స్థాయిలో 'లాస్ట్ మైల్ గవర్నెన్స్' ప్రజలకు అందాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్, బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలి," అని ముఖ్యమంత్రి విశ్లేషించారు.

**పీజీఆర్ఎస్ పరిష్కారానికి యాక్షన్ ప్లాన్**

పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. వివిధ కేటగిరీలు, శాఖలకు చెందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఒక పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా కలెక్టర్లు, ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.




**పట్టణాల్లో 'జీరో వేస్ట్' లక్ష్యం**

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పేరుకుపోయిన 23 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రాబోయే మూడు నెలల్లోగా యుద్ధప్రాతిపదికన తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 'జీరో వేస్ట్' సాధించడమే మన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బృహత్కార్యంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై శ్రద్ధ పెట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ వంటి కార్యక్రమాలపై నిర్దిష్ట ప్రామాణిక కార్యాచరణ విధానం జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

**గంజాయిపై ఉక్కుపాదం.. భద్రతకు పెద్దపీట**

రాష్ట్రంలో గంజాయి ముఠాలను పూర్తిగా నియంత్రించాలని, వాటిపై ఉక్కుపాదం మోపాలని హోం శాఖ అధికారులకు సీఎం నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం 'డ్రగ్ ఫ్రీ కంట్రీ' లక్ష్యంతో పనిచేస్తోందని, దానికి అనుగుణంగా రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యల సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అదే సమయంలో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాలని, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా ఎలాంటి ఫలితాలు సాధిస్తున్నామో ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని, పాలనలో పొదుపు మంత్రాన్ని పాటించాలని అధికారులకు హితవు పలికారు. మారుమూల ప్రాంతాల్లో కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం టవర్లను ఏర్పాటు చేసేందుకు టెలికాం ఆపరేటర్లతో మాట్లాడి కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, పురపాలక, ఎక్సైజ్, పోలీసు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి వార్త సాక్ష్యం 06-07-2026.

ప్రజలకుఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ వారి సమస్యలను నే రుగా తెలుసుకుని పరిష్కరించా లనే లక్ష్యంతో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొ న్నారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, మండలాల నుంచి ప్రజ లు ఫోన్ ద్వారా తమ సమస్యలు వినతులు,అభ్యర్థనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వచ్చిన ప్రతి కాల్ కు ఎమ్మెల్యే స్వయంగా స్పందిస్తూ ప్రజలుఎదుర్కొంటున్న సమస్య లను ఓర్పుగా విన్నారు. సమస్యల స్వభావాన్ని బట్టి కార్య క్రమం జరుగు తుండగానే సంబం ధిత శాఖల అధికారులకు నేరుగా ఫోన్ చేసి,ఫిర్యాదులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.సమస్యల ప రిష్కారంలో ఎలాంటి జాప్యం లే కుండా త్వరిత గతిన చర్యలు చే పట్టి ప్ర జలకు న్యాయం చేయాల ని అధికారులకు స్పష్టం




చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే త న ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు.ప్రజలుఎలాంటి సమస్య ఎ దుర్కొన్నా నిర్భయంగాతన దృష్టి కి తీసుకురావాలని,ప్రతి సమస్య ను పూర్తిగా పరిశీలించి సంబంధి త అధికారుల సమన్వయంతో పరిష్కరించేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షే మ పథకాలు ప్రతి అర్హుడి కి చేరేలా,అభివృద్ధి కార్య




క్రమాలువేగవంతంగా అమలయ్యే లా నిరంతరం పర్యవేక్షిస్తున్నామ ని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లోమౌలిక వస తుల కల్పనతో పాటు ప్రజా సమ స్యల పరి ష్కారానికి ప్రత్యేక చొర వ తీసుకుంటున్నారని కొనియా డారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కు మార్ రెడ్డి పనితీరును పలువురు కాలర్లు అభినందించారు.

# అంబేద్కర్ భవనం పనులను త్వ రితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





యాదాద్రి భువనగిరి వార్త సాక్ష్యం 06-07-2026.

భువనగిరి మున్సిపాలిటీ పరిధి లోని సింగన్న గూడెంలో నిర్మాణం లో ఉన్న అంబేద్కర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... భవనం నిర్మాణ పనుల పురోగతి ని సంబంధిత అధికారులను అడి గి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణ పనులు,ప్రస్తు తంకొనసాగుతున్న పనులు,ఇంకా పెండింగ్‌లో ఉన్న పనుల వివరాల ను అధికారులను అడిగి తెలుసు కున్నారు.నిర్మాణ పనులు నాణ్య తతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించా రు.అంబేద్కర్ భవనానికి అవసర మైన మౌలిక వసతులపై కూడా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారు లను అడిగి తెలుసుకున్నారు. భవనం ముందు సీసీ రోడ్డు నిర్మా ణం,గ్రీనరీ అభివృద్ధి, పరిసరాల సుందరీకరణ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవనాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే విధంగా అన్ని వసతులు కల్పించా లని అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో సంబంధితశాఖ ల అధికారులు, ఇంజినీరింగ్ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోవాసాలమర్రి గ్రామానికి రా నున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. గ్రామాన్ని రోల్ మోడల్ గ్రామం గా తీర్చిదిద్దడమే లక్ష్యం.ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఅయిలయ్య





యాదాద్రి భువనగిరి వార్త సాక్ష్యం 06-07-2026.

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించి గ్రామంలోని అభి వృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరి శీలించారు. ఈ మార్నింగ్ వాక్‌లోజిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు,వివిధ శాఖ ల జిల్లా అధికారులు పాల్గొని గ్రా మంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. మార్నింగ్ వాక్ సందర్భంగా గ్రా మంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి,ప్రభుత్వ పాఠశా ల నిర్మాణ పనులు,డ్రైనేజీ వ్యవ స్థ,విద్యుత్ సౌకర్యాలు,సీసీ రోడ్ల నిర్మాణం,ఇతర మౌలిక వసతుల పై అధికారులు,స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకు న్నారు.పనులను వేగవంతంగ పూ ర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యా లు కల్పించాలని సంబంధిత అధి కారులనుఎమ్మెల్యే ఆదేశించారు. వాసాలమర్రి గ్రామాన్ని అన్ని విధా లుగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేం దుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యా చ రణతో ముందుకు సాగు తోందని తెలిపారు. ఈ నెలలో ఇందిరమ్మ ఇళ్ల సామూ హిక గృహప్రవేశ కార్యక్రమం నేప థ్యంలో వాసాలమర్రి గ్రామాన్ని రా ష్ట్రానికి ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి



చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొ నేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివాసాల మర్రి గ్రామంలో పర్యటించనున్న ట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే గ్రామంలోని అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి,ప్రజలకుఅవసరమైన ప్రతి మౌలిక సదుపాయం అందుబాటు లో ఉండేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ?

## కూకట్ పల్లి కాంగ్రెస్ డివిజన్ నూతన అధ్యక్షులు కావేటి నాగార్జునకు శుభాకాంక్షలు తెలియజేసిన తూము వినయ్ కుమాం



కూకట్ పల్లి వార్త సాక్ష్యం ప్రతినిధి తెల్ల హరికృష్ణ జూలై 6

కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించినటువంటి కావేటి నాగార్జున తెలంగాణ రాష్ట్ర ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ నీ మూసాపేట్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, ప్రశాంత్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు యం వెంకటరమణ, భాను, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కదిలిన మునిసిపల్ యంత్రాంగం



యాదాద్రి భువనగిరి వార్త సాక్ష్యం 06-07-2026.

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్య క్రమంలో రాంనగర్ కి సంబందిం చిన డ్రైనేజి పనులు పూర్తి చేయ కపోవడంతో,మురుగునీరు అంతా ప్రయివేటు ప్లాటులో ఆగిపోయి ఇ బ్బంది అవుతుందని స్థానికులు కొ లుపుల వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వెంటనే స్పం దించి మునిసిపల్ కమిషనర్,ఏఇ కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్,తాహె రా బబ్లు,బొంతల నర్సింగరావు ల తో కలిసి పరిశీలించడం జరిగింది. కమిషనరు సమస్య పరిష్కారం కోసం వెంటనే ప్రణాళిక చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ పీసీసి అధ్యక్షులు వి. హను మంతరావుని పరామర్శించినపీసీ సి డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమా ర్

యాదాద్రి భువనగిరి వార్త సాక్ష్యం 06-07-2026.



ఆరోగ్య సమస్యల కారణంగా హై దరాబాద్ లోనీ AINU హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజ్యస భ సభ్యులు,బీసీ ప్రభుత్వ సలహా దారు,మాజీ పీసీసి అధ్యక్షులు వి. హనుమంతరావుని పీసీసి డెలిగే ట్ తంగళ్లపల్లి రవికుమార్ పరా మర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. హనుమంతరావు త్వరలోనే పూర్తి గా కోలుకొని ప్రజా సేవలో పాల్గొ నాలని అందరూ కోరుకుంటున్నా మని తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగు ధర్మ రెడ్డి, షరీఫ్ భాయ్,మొహమ్మద్ రఫీఉ ద్దీన్,హమీద్,రాజు తదితరులు హనుమంతరావు పమర్శించారు.

## డా: బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్.

యాదాద్రి భువనగిరి వార్త సాక్ష్యం 06-07-2026.



నేడు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు,భారత తొలి ఉప్రధాని, సమ సమాజ స్థాపనకై కృషి చేసిన డా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా భువనగిరి మున్సిప ల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పట్టణంలోని వారి విగ్ర హానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ..డా: బాబు జగ్జీవన్ రామ్ సమ స మాజ స్థాపన కోసం తన జీవితా న్ని అంకితం చేశారు.రైతు,కార్మిక, దళిత వర్గాల అభ్యున్నతికి ఆయ న చేసిన కృషి చిరస్మరణీయంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

# బిజినెస్

## భారత్‌లో టెస్లా కొత్త ఛార్జింగ్ కేంద్రం.. షాపింగ్ చేస్తూనే కారుకు ఛార్జింగ్.. పూర్తి వివరాలు ఇవే!




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ టెస్లా, భారత్‌లో తన ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఉత్తర భారతదేశంలోనే మొట్టమొదటి ఇన్-మాల్ ఛార్జింగ్ కేంద్రాన్ని నేడు ఢిల్లీలో ప్రారంభించినట్లు ప్రకటించింది. ఢిల్లీలోని నెక్సస్ సెలెక్ట్ సిటీవాక్ మాల్‌లో ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. దీంతో వినియోగదారులు షాపింగ్ లేదా డైనింగ్ చేసే సమయంలోనే తమ టెస్లా కార్లకు ఛార్జింగ్ పెట్టుకునే వీలు కలుగుతుంది. ఈ కొత్త ఛార్జింగ్ కేంద్రంలో 11 కిలోవాట్ల సామర్థ్యం గల ఆరు డెస్టినేషన్ ఛార్జర్లను (ఏసీ) ఏర్పాటు చేసినట్టు కంపెనీ తెలిపింది. మాల్‌లోని ౹ా1 పార్కింగ్ ఏరియాలో ఉన్న ఈ ఛార్జర్లు 99.95 శాతం అప్‌టైమ్‌తో అత్యంత విశ్వసనీయంగా పనిచేస్తాయని పేర్కొంది. ఈ కొత్త కేంద్రంతో కలిపి భారత్‌లో టెస్లా నిర్వహిస్తున్న ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య 6కి చేరింది. దేశవ్యాప్తంగా ఇప్పుడు మొత్తం 20 సూపర్‌ఛార్జర్లు, 20 డెస్టినేషన్ ఛార్జర్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా, టెస్లా తన కొత్త మోడళ్లను ప్రదర్శించేందుకు జులై 6 నుంచి 10 వరకు అదే మాల్‌లో ఒక పాప్-అప్ స్టోర్‌ను కూడా నిర్వహిస్తోంది. ఇక్కడకు వచ్చే సందర్శకులు కొత్తగా విడుదలైన మోడల్ వై ఎల్, 2026 మోడల్ వై ప్రీమియం రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) కార్లను దగ్గర నుంచి చూసే అవకాశం ఉంది. సంస్థ ప్రతినిధులు ఈ కార్ల ఫీచర్లను వివరించడంతో పాటు, టెస్ట్ డ్రైవ్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు.

**-కొత్త మోడళ్ల వివరాలు:**

మోడల్ వై ఎల్ ఆరు సీట్ల సామర్థ్యంతో, ఆల్-వీల్ డ్రైవ్ ఆప్షన్‌తో వస్తుంది. మూడు వరుసల సీటింగ్ లేఅవుట్ ఉన్న ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఒక్కసారి ఛార్జింగ్‌తో 681 కిలోమీటర్ల (డబ్ల్యూఎల్‌టీపీ) రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది కేవలం 5 సెకన్లలో 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని ప్రారంభ ధర రూ. 61.99 లక్షలుగా ఉంది.

## అక్రమ వీడియోల తొలగింపుపై హైకోర్టుకు గూగుల్ కీలక వివరణ




కోర్టు విచారణలకు సంబంధించిన అనధికారిక రికార్డింగులను యూట్యూబ్‌లో అప్‌లోడ్ కాకుండా ముందస్తుగా పర్యవేక్షించడం లేదా వాటిని తొలగించడం సాధ్యం కాదని టెక్ దిగ్గజం గూగుల్ ఢిల్లీ హైకోర్టుకు స్పష్టం చేసింది. ఇది చట్టపరంగా తప్పనిసరి కాదని, సాంకేతికంగానూ అసాధ్యమని పేర్కొంటూ ఈ మేరకు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కోర్టు విచారణకు హాజరైన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీనిపై న్యాయవాది వైభవ్ సింగ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ, కోర్టు విచారణలకు సంబంధించిన అనధికారిక రికార్డింగులను అరికట్టేలా సోషల్ మీడియా వేదికలను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌పై స్పందిస్తూ గూగుల్ తన వాదనలను వినిపించింది. పిటిషనర్ గుర్తించిన నిర్దిష్ట వీడియోలను ఇప్పటికే తొలగించామని, భారత్‌లో బ్లాక్ చేశామని గూగుల్ వెల్లడించింది. అయితే, తమ ప్లాట్‌ఫామ్‌లో ప్రతిరోజూ అప్‌లోడ్ అయ్యే లక్షలాది వీడియోలను పరిశీలించి, వాటిలో కోర్టు విచారణలకు సంబంధించిన వాటిని గుర్తించడం సాధ్యం కాదని పేర్కొంది. ఏదైనా కంటెంట్ చట్టబద్ధతను న్యాయస్థానాలే నిర్ధారించాలని, కేవలం ఓ మాధ్యమంగా ఉన్న తాము ఆ నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. నిర్దిష్ట యూఆర్‌ఎల్‌లతో కోర్టు ఆదేశాలు జారీ చేస్తే తప్ప, కంటెంట్‌ను తొలగించలేమని గూగుల్ తన అఫిడవిట్‌లో వివరించింది. న్యాయవ్యవస్థ ప్రయోజ నాల దృష్ట్యా అనధికారిక రికార్డింగ్‌ల అంశంపై సమర్థవంతమైన నియంత్రణ అవసరమని గతంలో హైకోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే. తాజా పరిణామం న్యాయవ్యవస్థ పవిత్రతను కాపాడటంలో ఎదురవుతున్న సవాళ్లను, టెక్ ప్లాట్‌ఫామ్‌లు ఎదుర్కొంటున్న ఆచరణాత్మక ఇబ్బందులను స్పష్టం చేస్తోంది.

## మారుతి కార్లపై జూలై డిస్కౌంట్లు- విక్టోరిస్‌పై రూ. 2 లక్షల వరకు బెనిఫిట్స్!




దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి, జూలై నెలకు గాను తన ఎరీనా డీలర్‌షిప్ నెట్‌వర్క్‌లోని పలు ప్రముఖ మోడళ్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను ప్రకటించింది. పోటీ మార్కెట్లో విక్రయాల జోరును కొనసాగించేందుకు కంపెనీ ఈ ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ దఫా అందిస్తున్న రాయితీలలో 'మారుతి విక్టోరిస్' ఎస్‌యూవీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ నెలలో విక్టోరిస్ ఎస్‌యూవీపై గరిష్ఠ ప్రయోజనాలను కల్పిస్తున్నారు. ముఖ్యంగా సీఎన్‌జీ వేరియంట్లపై ఎక్స్ఛేంజ్ బెనిఫిట్స్‌తో కలిపి రూ. 2 లక్షల వరకు లబ్ధి పొందే అవకాశం ఉందని సమాచారం. ఇక పెట్రోల్, హైబ్రిడ్ వేరియంట్లపై ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ స్కీమ్‌ల రూపంలో రూ. 60,000 నుంచి రూ. 90,000 వరకు డిస్కౌంట్లు లభిస్తున్నాయి. ఎరీనా నెట్‌వర్క్‌లోని ఇతర మోడళ్లపై కూడా సంస్థ భారీ ఆఫర్లను ప్రకటించింది. బ్రెజాపై రూ. 55,000 వరకు, ఆల్టో కే10 మరియు వ్యాగన్ ఆర్‌లపై రూ. 52,500 వరకు, స్విఫ్ట్‌పై రూ. 45,000 వరకు ప్రయోజనాలు కల్పిస్తున్నారు. ఎస్-ప్రెసో, సెలెరియో, ఈకో వంటి మోడళ్లపై రూ. 37,500 వరకు రాయితీలు ఉన్నాయి. అయితే, అత్యంత ప్రజాదరణ పొందిన డిజైర్, ఎర్టిగా మోడళ్లపై ఈ నెలలో ఎటువంటి ఆఫర్లు లేవని కంపెనీ స్పష్టం చేసింది. వర్షాకాలంలో విక్రయాలను పెంచుకోవడంతో పాటు స్టాక్‌ను క్లియర్ చేసుకునే వ్యూహంలో భాగంగా మారుతి ఈ నిర్ణయం తీసుకుంది. నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డుల రూపంలో ఈ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ ప్రయోజనాలు నగరం, డీలర్‌షిప్ మరియు స్టాక్ లభ్యతను బట్టి మారే అవకాశం ఉంటుంది. కావున, కొనుగోలుదారులు పూర్తి వివరాల కోసం సమీపంలోని ఎరీనా షోరూమ్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

# స్పోర్ట్స్

## తండ్రికి తగ్గ తనయుడు- శ్రీలంకపై అన్వయ్ ద్రవిడ్ మెరుపు ఇన్నింగ్స్- త్రుటిలో సెంచరీ మిస్!



భారత క్రికెట్ దిగ్గజం, 'ది వాల్' రాహుల్ ద్రవిడ్ క్రికెట్ వారసత్వాన్ని ఆయన చిన్న కుమారుడు అన్వయ్ ద్రవిడ్ ఘనంగా ముందుకు తీసుకెళుతున్నాడు. శ్రీలంక అండర్-19 జట్టుతో నేడు జరిగిన రెండో యూత్ వన్డేలో ఈ యువ వికెట్ కీపర్-బ్యాటర్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. మహింద రాజపక్స అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కేవలం 67 బంతుల్లోనే 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేసి భారత జట్టు భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 19వ ఓవర్ ముగిసేసరికి 81 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన 17 ఏళ్ల అన్వయ్ ద్రవిడ్, మరో బ్యాటర్ అర్జున్ రాజ్‌పుత్ (76 పరుగులు) తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 145 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. ముఖ్యంగా అన్వయ్ దూకుడుగా ఆడుతూ కేవలం 47 బంతుల్లోనే తన తొలి యూత్ వన్డే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడు చూసి శతకం ఖాయమనిపించినా, శ్రీలంక లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గిమ్హాన్ మెండిస్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. 129.85 స్ట్రైక్ రేట్‌తో ఆడిన అన్వయ్ ఇన్నింగ్స్ జట్టు స్కోరును పరుగులు పెట్టించింది. అర్జున్ రాజ్‌పుత్ కూడా 81 బంతుల్లో 76 పరుగులు చేసి రాణించాడు. అయితే, దిమంత మహవితాన అద్భుతమైన త్రోకు అతను రనౌట్‌గా వెనుదిరిగాడు. కీలక భాగస్వామ్యం విడిపోయిన తర్వాత భారత ఇన్నింగ్స్ మళ్లీ తడబడింది. 263 పరుగుల వద్ద ఏడో వికెట్‌గా అన్వయ్ ఔటైన తర్వాత, భారత టెయిలెండర్లు చేతులెత్తేశారు. కేవలం 22 పరుగుల వ్యవధిలో చివరి మూడు వికెట్లు కోల్పోయి 47.2 ఓవర్లలో 285 పరుగులకు ఆలౌటైంది. శ్రీలంక బౌలర్లలో గిమ్హాన్ మెండిస్ 41 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి భారత్‌ను కట్టడి చేశాడు. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 1-0 ఆధిక్యంలో ఉంది. తొలి మ్యాచ్‌లో 321 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇటీవల వినూ మన్కడ్ ట్రోఫీలో కర్ణాటక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అన్వయ్, ఆ టోర్నీలో 220 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఈ ప్రదర్శనతో రాబోయే అండర్-19 ప్రపంచ కప్‌కు ఎంపికయ్యే అవకాశాలను మరింత మెరుగుపరుచుకున్నాడు. కాగా, అన్వయ్ అన్నయ్య సమిత్ ద్రవిడ్ కూడా ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపికైనా మోకాలి గాయం కారణంగా దూరమయ్యాడు.

## ఆసీస్ నిలకడే ఆ జట్టును విజేతగా నిలిపింది: సచిన్




స్పోర్ట్స్ డెస్క్:

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్-2026లో ఆస్ట్రేలియా జట్టు మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ జగజ్జేతగా నిలిచింది. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో జరిగిన హోరాహోరీ ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి, రికార్డు స్థాయిలో 7వ సారి ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో ఆసీస్ మహిళల జట్టు ఓటమి ఎరుగకుండా అజేయంగా సాగడం విశేషం. ఆస్ట్రేలియా అద్భుత విజయాలపై భారత క్రికెట్ దిగ్గజం, గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. 'మరో ప్రపంచకప్ టైటిల్ సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు అభినందనలు. టోర్నీలో వారి జైత్రయాత్ర.. వారు విభిన్న పరిస్థితులను ఎంత చక్కగా అధిగమించారో, ఎంత నిలకడగా రాణించారో చెప్తోంది. ఇలాంటి స్థిరత్వమే ట్రోఫీలను తెచ్చిపెడుతుంది. ఆసీస్ నిలకడే.. ఆ జట్టును ఛాంపియన్‌గా నిలిపింది' అంటూ సచిన్ ప్రశంసించారు.ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి కేవలం 150 పరుగులకే కుప్పకూలింది. అనంతరం 151 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 17.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయం సాధించింది.

## వైభవ్ అరంగేట్రంలో జాప్యంపై స్పందించిన బీసీసీఐ




స్పోర్ట్స్ డెస్క్:

భారత క్రికెట్‌లో ఒక అద్భుతమైన మైలురాయి నమోదైంది. బీహార్‌కు చెందిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి, సరికొత్త చరిత్ర సృష్టించాడు. మాంచెస్టర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో తుది జట్టులో స్థానం దక్కించుకున్నాడు. దీంతో అతి పిన్న వయసులోనే భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆటగాడిగా వైభవ్ నిలిచాడు.టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం విషయంలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్?లపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. కావాలనే వైభవ్ ఎంట్రీని ఆలస్యం చేస్తున్నారంటూ వారిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైభవ్ విషయంలో ఇంతటి పక్షపాతం ఎందుకంటూ ప్రశ్నించారు. తాజాగా వైభవ్ సూర్యవంశీ అరంగేట్రంలో జాప్యంపై బీసీసీఐ స్పందించింది. అలానే గంభీర్, అయ్యర్‌లపై వస్తున్న విమర్శలపై కూడా స్పందించింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వైభవ్‌కు అభినందనలు తెలుపుతూ విమర్శలకు చెక్ పెట్టారు. 'బీసీసీఐ ఎప్పుడూ ప్రతిభకే ప్రాధాన్యత ఇస్తుంది. ఎవరికీ అన్యాయం చేయదు. వైభవ్‌కు సరైన సమయంలోనే అవకాశం దక్కింది. జట్టు మేనేజ్‌మెంట్ తీసుకున్న ఈ నిర్ణయం అద్భుతమైనది. భవిష్యత్తులో అతను మరింత రాణించి జట్టులో స్థిరపడతాడనే నమ్మకం నాకుంది' అని శుక్లా పేర్కొన్నారు.

## ఏనుగు దంతాల కేసు: హైకోర్టు ముందుకు మోహన్‌లాల్ ఐటీ డిక్లేరేషన్ పత్రాలు



మలయాళ సూపర్ స్టార్, పద్మభూషణ్ మోహన్‌లాల్‌ను సుదీర్ఘకాలంగా వేధిస్తున్న ఏనుగు దంతాల అక్రమ నిల్వ కేసు కేరళ హైకోర్టులో సరికొత్త మలుపు తిరిగింది. గతంలో ఆయన ఆదాయపు పన్ను శాఖకు సమర్పించిన వాలంటరీ డిస్క్లోజర్ స్కీమ్ నివేదిక ఇప్పుడు న్యాయస్థానం ముందుకు వచ్చింది. ఆ పత్రాల ప్రకారం... మోహన్‌లాల్ వద్ద కేవలం నాలుగు మాత్రమే కాకుండా, మొత్తం 10 ఏనుగు దంతాలతో పాటు దంతాలతో చేసిన మరో 13 కళాఖండాలు (విగ్రహాలు) ఉన్నాయి. ఈ వివరాలను ఆయన స్వయంగా వెల్లడించారు. 2011 జూన్ నెలలో మోహన్‌లాల్‌కు చెందిన ఇళ్లు, ఆఫీసులపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొచ్చిలోని ఆయన సొంత నివాసంలో నాలుగు ఏనుగు దంతాలు దొరికాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం ముందస్తు అనుమతులు లేకుండా ఇలాంటి నిషేధిత వస్తువులను దగ్గర ఉంచుకోవడం నేరం కావడంతో కేరళ అటవీ అధికారులు నాడు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారం గత పదేళ్లుగా కోర్టు పరిధిలోనే నలుగుతోంది. మరోవైపు, మోహన్‌లాల్ ఎలాంటి చట్టవిరుద్ధ పనులకు పాల్పడలేదని ఆయన తరపు న్యాయవాదులు వాదిస్తున్నారు. ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన ప్రత్యేక 'ఐవరీ అమ్నెస్టీ' పథకం కింద ఈ సమాచారాన్ని ముందే డిక్లేర్ చేశామని కోర్టుకు వివరించారు. అయితే, ఐటీ శాఖకు వివరాలు అందజేసినప్పటికీ... అటవీ చట్టాల ప్రకారం ఈ దంతాలను కలిగి ఉండటానికి అవసరమైన అధికారిక యాజమాన్య ధ్రువీకరణ పత్రాన్ని మోహన్‌లాల్ సకాలంలో పొందారా? లేదా? అనే లీగల్ పాయింట్‌పైనే ప్రస్తుతం హైకోర్టులో ప్రధానంగా విచారణ సాగుతోంది ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

# 'సత్లుజ్' వివాదం.. సినిమాలో దేశ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే సన్నివేశాలు?

**-జీ5 నుంచి 'సత్లుజ్' సినిమా తొలగింపు**
**-సినిమాలోని సమాచారాన్ని దేశ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు**
**-జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం**
**-జీ5 నిర్ణయంపై రాజకీయ విమర్శలు**

పంజాబీ నటుడు దిల్‌జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' చిత్రాన్ని జీ5 ఓటీటీ వేదిక నుంచి తొలగించారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలను భారత్ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్న ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రం తొలుత 'పంజాబ్ 95' పేరుతో రూపొందింది. థియేటర్లలో విడుదలకు అనుమతి రాకపోవడంతో ఇటీవల 'సత్లుజ్' పేరుతో జీ5లో విడుదల చేశారు. అయితే విడుదలైన మరుసటి రోజే చిత్రాన్ని తొలగించారు. సినిమాలోని కొన్ని భాగాలపై గతంలోనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అవే అంశాలు దేశ వ్యతిరేక శక్తులకు ఉపయోగపడే ప్రమాదం ఉందని భావించినట్లు పేర్కొన్నాయి. ఈ చిత్రం పంజాబ్‌లో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న సమయంలోని పరిస్థితుల ఆధారంగా తీశారు. అప్పుడు ఎన్‌కౌంటర్లు, మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని వెలుగులోకి తీసుకువచ్చిన సామాజిక కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా సినిమాను తెరకెక్కించారు. చిత్రాన్ని తొలగించిన విషయాన్ని జీ5 అధికారికంగా ధ్రువీకరించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సినిమా భారత్‌లో అందుబాటులో ఉండదని ప్రకటించింది. అయితే చిత్ర బృందానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. చట్టపరమైన అన్ని మార్గాలను అనుసరించి వీలైనంత త్వరగా సినిమాను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని జీ5 వెల్లడించింది. ఇక దిల్‌జిత్ దోసాంజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. "చీకటిని నేను సవాల్ చేస్తున్నాను" అంటూ పోస్ట్ చేశారు. తర్వాత లైవ్‌లో మాట్లాడుతూ, ఒకసారి ఇంటర్నెట్‌లోకి వచ్చినది పూర్తిగా తొలగించలేరని అన్నారు. "నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా పంజాబ్‌తోనే ఉంటాను" అని వ్యాఖ్యానించారు. సినిమా తొలగింపును ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ మల్విందర్ సింగ్ కాంగ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ ఖైరా తప్పుబట్టారు. సరైన వివరణ లేకుండా సినిమాను తొలగించడం నిరాశ కలిగించిందని అన్నారు. 'సత్లుజ్' చిత్రం 2022లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)కి వెళ్లింది. అప్పట్లో 127 కట్‌లు సూచించారని చిత్ర నిర్మాతలు ఆరోపించారు. మూడు సంవత్సరాల తర్వాత ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మళ్లీ వివాదంలో చిక్కుకుంది.





### సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న 'ఓ సుకుమారి'

## ఈ నెలలోనే రిలీజ్!

**-ఐశ్వర్య రాజేష్, తిరువీర్ జంటగా 'ఓ సుకుమారి'**
**-భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయం**
**-సినిమాకు U/A సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డ్**
**-జులై 17న ప్రపంచవ్యాప్తంగా విడుదల**

ఐశ్వర్య రాజేశ్, తిరువీర్ జంటగా నటించిన 'ఓ సుకుమారి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసింది. ఫాంటసీ అంశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని జులై 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజకీయ నాయకుడు కావాలనుకునే ఓ యువకుడు, సుకుమారి (ఐశ్వర్య రాజేష్) అనే పల్లెటూరి అమ్మాయి ప్రేమలో పడతాడు. అయితే ఆమెను ఎవరు తాకినా షాక్ కొట్టడం అనే విచిత్రమైన సమస్య చుట్టూ కథనం హాస్యభరితంగా, ఆసక్తికరంగా సాగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. తెలుగుతో పాటు తమిళం, ఇతర భాషల్లోనూ ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. U/A సర్టిఫికెట్ రావడంతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందని అంచనాలు నెలకొన్నాయి.

# అఖిల్‌కు అభిమాని కొత్త పేరు 'నాగ అఖిల్' పేరు వెనుక ఇంత కథ ఉందా?

**-అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' ప్రీ-రిలీజ్ ఈవెంట్**
**-అఖిల్‌కు 'నాగ అఖిల్' అని పేరు సూచించిన అభిమాని**
**-పేరులో నలుగురు కుటుంబ సభ్యుల ఆశీస్సులు ఉన్నాయన్న ఫ్యాన్**
**-సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అక్కినేని ఫ్యాన్ సెంటిమెంట్**
**-సినిమా హిట్టయితే ఈ పేరు నిలిచిపోతుందంటున్న నెటిజన్లు**

అక్కినేని యువ కథానాయకుడు అఖిల్ నటించిన తాజా చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తిరుపతిలో నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానుల కోలాహలంతో అట్టహాసంగా జరిగింది. అయితే, ఈ వేడుకలో అఖిల్, నాగార్జున ప్రసంగాల కంటే ఓ అక్కినేని వీరాభిమాని చేసిన వినూత్న ప్రతిపాదన అందరి దృష్టినీ ఆకర్షించింది. తన అభిమాన హీరోకు కొత్త పేరును సూచిస్తూ, దాని వెనుక ఉన్న సెంటిమెంట్‌ను వివరించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమాని ప్రేమకు నిదర్శనం 'నాగ అఖిల్' సినిమా పరిశ్రమలో విజయం కోసం కొందరు నటులు తమ పేర్లలో మార్పులు చేసుకోవడం, అక్షరాలు జోడించుకోవడం సాధారణమే. కానీ ఇక్కడ ఓ అభిమానే స్వయంగా తన హీరోకు కొత్త పేరు పెట్టాలని సూచించడం ఆసక్తి రేకెత్తించింది. 'లెనిన్' ప్రీ-రిలీజ్ వేదికపై మాట్లాడిన ఆ అభిమాని, అఖిల్ పేరును 'నాగ అఖిల్'గా మార్చుకుంటే బాగుంటుందని సూచించాడు. కేవలం పేరు సూచించడంతోనే ఆగకుండా, దాని వెనుక ఉన్న బలమైన సెంటిమెంట్‌ను కూడా వివరించాడు. 'నాగ అఖిల్' అనే పేరులో అక్కినేని కుటుంబానికి చెందిన నలుగురు పెద్దల ఆశీస్సులు ఉన్నాయని తెలిపాడు. అతడి వివరణ ప్రకారం, 'నాగ' అనే పదం తాత అక్కినేని నాగేశ్వరరావు, తండ్రి నాగార్జున పేర్ల నుంచి స్ఫూర్తిగా తీసుకున్నదట. అలాగే, పేరులోని 'అ' అక్షరం నానమ్మ అన్నపూర్ణమ్మ, తల్లి అమల పేర్ల నుంచి వచ్చిందని చెప్పాడు. ఇలా నలుగురు కుటుంబ సభ్యుల దీవెనలు ఎల్లప్పుడూ అఖిల్‌తో ఉండాలనే గొప్ప ఉద్దేశంతో 'నాగ అఖిల్' అనే పేరును సూచించినట్లు ఆ అభిమాని చెప్పగానే ప్రాంగణం మొత్తం చప్పట్లతో మారుమోగింది. అక్కినేని కుటుంబంలో 'నాగ' అనుబంధం అక్కినేని కుటుంబంలో 'నాగ' అనే పదానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు నుంచి మొదలుకొని నాగార్జున, నాగ సుశీల, నాగ చైతన్య వరకు కుటుంబంలోని చాలా మంది పేర్లలో 'నాగ' అనే పదం భాగమైంది. ఇప్పుడు అదే సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ అఖిల్ పేరుకు కూడా 'నాగ'ను జోడించాలన్న అభిమాని సూచనకు సోషల్ మీడియాలో భారీ మద్దతు లభిస్తోంది. "పేరు చాలా బాగుంది", "అభిమాని ఆలోచన అద్భుతం" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కొందరైతే 'లెనిన్' చిత్రం బ్లాక్‌బస్టర్ విజయం సాధిస్తే ఈ కొత్త పేరు అఖిల్‌కు మరింతగా కలిసి వస్తుందని, అప్పుడు అదే పేరుతో పిలవడం మొదలుపెడదామని అభిప్రాయపడుతున్నారు.



## సింగ్ గీతం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది!

సీనియర్ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందిన ప్రయోగాత్మక మ్యూజికల్ ఫాంటసీ చిత్రం 'సింగ్ గీతం' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా జులై 9 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోపే ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ కు రానుండటం గమనార్హం. జూన్ 11,12 తేదీల్లో తెలుగు, తమిళ భాషల్లో విడుదలైన ఈ చిత్రం, వినూత్న కథనంతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. సంగీతం, ఫాంటసీ అంశాల మేళవింపుతో రూపొందిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. అయాన్, అహల్య, షాలిని ప్రధాన పాత్రలు పోషించగా, నాగ్ అశ్విన్ తన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు.దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, కేవీ అనుదీప్, రాహుల్ రవీంద్రన్, నివేదా పేతురాజ్ అతిథి పాత్రల్లో మెరిశారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.